


# హైదరాబాద్‌ని.. వణికిస్తున్న కొత్త ఫ్లూ

## ప్రధాన లక్షణాలు

జ్వరం, జలుబు, ముక్కు దిబ్బడ, శ్వాస సమస్య, గొంతు నొప్పి, నిరంతర దగ్గు, శరీర నొప్పులు

- ఇన్ఫ్లుయెంజా కంటే ఎక్కువ ప్రభావం
- రోజుకో రకంగా రూపాంతరం చెందుతున్న ఫ్లూ
- రోజుకు సగటున 700 పైగా ఫ్లూ కేసులు నమోదు
- ఇన్ఫ్లుయెంజా వ్యాక్సిన్ వాడినా వీడని ముప్పు
- పెరుగుతున్న రోగులు.. కిక్కిరిసిపోతున్న హాస్పిటల్ లు

**డిడి 9 వార్త హైదరాబాద్**

హైదరాబాద్ నగరంలో ఇన్ఫ్లుయెంజా లాంటి మరో కొత్త ఫ్లూవెలుగులోకి వచ్చింది దీని కారణంగా రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. రోజుకు సగటున 700 పైగా ఫ్లూ కేసులు నమోదావుతున్నట్లు రికార్డ్ లు చెప్తున్నాయి,వాతావరణంలో వచ్చిన విపత్కరమైన మార్పుల కారణంగా కొత్త రకం ఫ్లూ వ్యాప్తి చెందడంతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నాయి. ఆకస్మిక జ్వరం, ముక్కులు మూసుకుపోవడం,శ్వాస సమస్య,గొంతు నొప్పి, నిరంతర దగ్గు, శరీర నొప్పులు, అలసట, తలనొప్పి వంటి లక్షణాలతో రోగులు ఫీవర్ హాస్పిటల్లు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైపు పరులు తీస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణి స్త్రీలలో ఈ వేరియంట్ అత్యంత ప్రమాదకరంగా మారిందని డాక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు, “ఈ ఫ్లూ వేరియంట్ బలపడినందున, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. సోషల్ డిస్టెన్స్ పాటించడం, పరిశుభ్రంగా చేతులు కడుక్కోవడం, కాల్చిన నీరు తాగడం, నీటిలో తులసి ఆకు,వామాకు వేసుకుని మరిగించి తాగడం అనేవి ఇప్పుడు అత్యవసరమయిన చర్యలు అంటున్నారు వైద్యులు,రోజు రోజుకి కొత్త వేరియంట్ కనిపిస్తున్నందున, రోగులు జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలి సాధారణంగా ఈ వేరియంట్ హై ఫీవర్ తో ప్రారంభం అవుతుంది పారాసిటమాల్ వేసిన అదుపులోకి రాకపోవడం,లక్షణాలను కనుగొనగానే వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. చిన్న పిల్లలలో ఇన్ఫ్లుయెంజా వ్యాక్సిన్ కూడా ఉపయోగించినప్పటికీ, ముప్పు పూర్తిగా తగ్గట్లేదని ఇది కొత్త వేరియంట్ గా ఉన్నందున, వ్యాధి తీవ్రత మరియు వ్యాప్తి వేగం ఎక్కువగా ఉండటమే ప్రధాన కారణం. వైద్యులు సూచిస్తున్న సూచనలు పాటించినా, వైరస్ శక్తివంతమైన రూపంలో బయటపడటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

### వాతావరణ మార్పులు..

హైదరాబాద్‌లో నెలకొన్న వాతావరణ మార్పులు నిరంతరం సంభవించే వర్షం,డ్రైనేజీలలో నీరు నిల్వ ఉండడం,రోడ్లు,సెల్లార్ లు,వాకిళ్ళు జలమయం అవడం,ఉష్ణోగ్రత మార్పులు ఫ్లూ వ్యాప్తికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు,అంతే కాక ఈ సారి సెప్టెంబర్ లో 20రోజులు పూర్తైన వర్షాలు జోరుగా పడడం ఆగలేదు దీనితో వాతావరణం లో ఇది ఒక పెను మార్పుగా చెప్పవచ్చు రోజు రోజుకి వర్షాలు విస్తృతంగా పడుతున్న నేపద్యం లో రోగుల సంఖ్య రోజు రోజుకి తీవ్రంగా పెరుగుతున్నందున ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కేంద్రాలు రద్దీగా మారాయి. OPDలు, అత్యవసర సేవలు అన్నీ దాదాపు పరిమిత సామర్థ్యంతో పని చేస్తున్నాయి. చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణి స్త్రీలు అత్యంత ముప్పులో ఉన్నందున, వారిని ప్రత్యేక జాగ్రత్తలతో చూడడం అవసరం.

### హాస్పిటళ్లకు పెరుగుతున్న రద్దీ...

పీడియాట్రిక్ హాస్పిటల్స్ లో నిరంతరం రద్దీగా ఉంటున్న,బెడ్స్ సరిపోక పోవడం, ఇన్ పేషెంట్ల సంఖ్య పెరుగుతూ, ఆసుపత్రుల సదుపాయాలు తక్కువగా ఉండటం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న పిల్లల కోసం ప్రత్యేక విభాగాలు ఉన్నా, బెడ్స్, పరికరాలు అందుబాటులో తగినంతగా లేని కారణంగా ఈ పరిస్థితిని మరింత భయంకరంగా చూడాల్సివస్తుంది.ప్రైవేట్ హాస్పిటల్స్ లోను ఇదే పరిస్థితి ఒక ఓపి ముందు రోజు బుక్ చేసుకున్న కూడా సుమారు 6 నుండి ఏడు గంటల పై మాటే,రూమ్స్ కూడా దొరకడం లేదని అంటున్నారు

### ఇంట్లో కూడా సామాజిక దూరం తప్పనిసరి

కుటుంబం లో కూడా ఒకరి నుండి మరొకరికి ఈ వ్యాధి సోకే ప్రమాదం ఎక్కువగా ఉన్న నేపధ్యంలో భయటకి వెళ్లివచ్చిన వారు తప్పని సరిగా కాళ్ళు చేతులు పరిశుభ్రంగా కడుక్కుని వేసుకున్న బట్టలు మార్చుకుంటే మంచిది అని అలాగే వ్యాధి సోకితే తప్పనిసరిగా సామాజిక దూరం తప్పనిసరి అని చెప్తున్నారు వైద్యులు మరీ ముఖ్యంగా వ్యాప్తిని తగ్గించి, వ్యక్తిగత, సామాజిక స్థాయిలో రక్షణ పొందవచ్చు. ఈ ఫ్లూ వేరియంట్ రోజుకో కొత్తగా బయటపడుతూ, ప్రజల ఆరోగ్యానికి సవాలు వేస్తున్నందున, ప్రతి ఒక్కరు వేగంగా మరియు జాగ్రత్తగా స్పందించడం అత్యవసరం. వ్యాధి లక్షణాలు తీవ్రంగా ఉన్న వ్యక్తులు వెంటనే హాస్పిటల్ లకు చేరి వైద్య సాయం పొందడం వల్లనే రికవరీ మరియు సమగ్ర నియంత్రణ సాధ్యమవుతుంది. ఈ విధంగా హైదరాబాద్ లో పెరుగుతున్న ఇన్ఫ్లుయెంజా కేసులు, కొత్త వేరియంట్ ప్రభావం, ఆసుపత్రుల రద్దీ, Pediatric divisions లో బెడ్స్ సమస్య, జాగ్రత్తలు లు పాటించాల్సిన అవసరం - ఇవన్నీ సమగ్రంగా ప్రజలకు తెలియజేయడం అత్యంత ముఖ్యం. తగిన జాగ్రత్తలు,ప్రభుత్వ సూచనలు పాటించడం ద్వారా మాత్రమే వ్యాప్తి తీవ్రతను తగ్గించగలం

### ఇది కేవలం సీజనల్ ఫ్లూ కాదు..

రోజుకో కొత్త వేరియంట్ గా అవతరించడంతో, ఈ ఫ్లూ వైరస్ ప్రాచుర్యం ఎక్కువ. లక్షణాలు తీవ్రమైనవిగా ఉండటం, వ్యాధి ఉత్ప్రేరణ ఎక్కువగా ఉండటం, మరియు ప్రజలు జాగ్రత్తలు ఆలస్యం చేయడం కారణంగా వ్యాప్తి వేగంగా జరుగుతోంది. ఫీవర్ హాస్పిటల్ లు, OPDలు రద్దీగా మారడం, వైద్యులను కలతపెడుతుంది. ప్రజలు వాడే హోమ్ రిమిడీలు తాత్కాలిక ఉపశమనం మాత్రమే ఇస్తాయి. కానీ అవి కూడా చాలా అవసరం వైరస్ శక్తివంతమైన కారణంగా, అసలు లక్షణాలను గుర్తించిన వెంటనే డాక్టర్ సంప్రదించడం తప్పనిసరి. సోషల్ డిస్టెన్స్, మాస్క్, పరిశుభ్రత, కాల్చిన నీరు వడగట్టి తాగడం వంటి జాగ్రత్తలు పాటించడం ద్వారా మాత్రమే వ్యాధి వ్యాప్తిని తగ్గించవచ్చు.



సంవత్సరానికి ఒకసారి ఫ్లూ వ్యాక్సిన్ (వర్షాకాలం జూన్ నెలలో ప్రారంభమయ్యే సమయానికి) తప్పనిసరిగా వేయించుకోవాలి. నీరు ఎక్కువగా తాగాలి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ఇన్ఫ్లుఎంజా వ్యాక్సిన్ తీసుకున్న వారిలోను ఈ ఫ్లూ లక్షణాలు కనిపిస్తున్నాయి. కాకపోతే ఇన్ఫ్లుయెంజా వ్యాక్సిన్ వేసిన వారిలో వ్యాధి తీవ్రత కొంత మేరకు ప్రభావం తగ్గుతుంది. వర్షాలు అధికంగా ఉండడం మేఘావృత వాతావరణం వలన ఈ ఫ్లూ ఎక్కువ గా వ్యాప్తి చెందు తుంది. మేము వైద్యం చేసిన వారిలో వ్యాధి త్వరగా నయమవడం చూస్తున్నాం. జ్వరం అధికంగా రావడం మధ్యలో శరీరం ఎర్రగా మారడం దురదలు, మంట కూడా చాలా మందిలో చూసాము అని మరికొద్ది మందిలో ఫ్లూ తగ్గిన తర్వాత కూడా శరీరం ఎర్రగా మారడం దురదలు మంట లక్షణాలు ఉన్నాయి. జ్వరం దగ్గు శరీరం ఎర్రగా మారడం,ముక్కులు బిగిసికు పోయి శ్వాస తీసుకోవడం ఇబ్బంది లాంటి లక్షణాలు కనపడితే త్వరగా వైద్యులను కలవాలి..నెబ్యులైజర్ మందులు ఎక్కువగా సూచిస్తున్నట్లు తెలిపారు.

**Dr. అమర్ సుందర్ వర్మ**
**అంకుర హాస్పిటల్ మదీనాగూడ పీడియాట్రిషన్&నియోనోటోలజిస్ట్**